www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 29 డిసెంబర్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి – అమలాపురం

స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లా స్థాయిలో ఈనెల 29న సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ కార్యక్రమం యథావిధిగా ఉంటుందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చునని ఆయన తెలిపారు.

మామిడి పూతపై మంచు కత్తి

- మామిడి పూతకు మంచు దెబ్బ..
- తెగుళ్ల బారిన తోటలు
- ఉమ్మడి జిల్లాలో 31,089 ఎకరాల్లో సాగు
- అధికమవుతున్న పెట్టుబడులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

మామిడి తోటలను మంచు దుప్పటి కప్పేస్తోంది. వాతావరణ మార్పులు ఫలరాజంపై పగబట్టాయి. రాత్రి వేళల్లో కురుస్తున్న మంచు తరచూ సంభవిస్తున్న తుపానుల ప్రభావంతో సోకే తెగుళ్లు, ఆశించే పురుగుల కారణంగా మామిడి తోటలపై రైతులు అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినా ఏ మేరకు దిగుబడులు లభిస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 13,482 మంది రైతులు 31,089 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా మెట్ట ప్రాంతంలోనే సాగవుతోంది.

మామిడి పూత రావడంలేదు

మామిడి పూత రావటంలేదు. పదిచెట్లకు రెండు లేక మూడు చెట్లకు మాత్రమే పూత వస్తోంది. పూత, పిందెలు వచ్చేందుకు, తెగుళ్లు, పురుగుల నివారణకు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. హెక్టారుకు రూ.50 వేలకు పైగా పెట్టుబడి అయిందిఇ. ఇప్పుడిపుడే పూత వస్తోంది. కోత, రవాణా ఛార్జీలకు పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. ఆశించిన స్థాయిలో దిగుబడులు, గిట్టుబాటు ధర లభిస్తే పెట్టుబడి నష్టాలను అధిగమించి కొంత లాభాలు వస్తాయి.

- పి.వెంకన్నబాబు, మామిడి రైతు, చక్రద్వారబంధం, రాజానగరం.

సాధారణంగా రెండు విడతల్లో పూత వస్తుంది. డిసెంబరు, జన వరి మధ్య పూత వచ్చి ఆ తర్వాత పిందెలు రావాలి. ఈ సంవ త్సరం ఇప్పటి వరకు ఎక్కడా పూత కన్పించడం లేదు. మొక్కతోటల్లో అరకొరగా కనిపిస్తోందని ఇది ఒకటి రెండు శాతం కంటే ఎక్కువ ఉండదని రైతులు చెబుతున్నారు. కొంత మంది సన్న, చిన్న కారు రైతులు ఫలసాయానికి ముందుగానే తోటలను ఎకరా రూ.12 వేల నుంచి రూ.15 వేల కౌలుకు విక్రయిస్తున్నారు. మొదట విడతలో పూత కనిపించకపోయినా వాతావరణంలో వచ్చే మార్పుతో రెండో విడతలో పూత విచ్చుకునే అవకాశం ఉందని ఉద్యాన అధికారులు తెలిపారు. చీడపీడలను నివారించి మేలైన యాజమాన్య పద్ధతులు చేపడితే నాణ్యతగల మంచి దిగుబడులు వస్తాయని ఉద్యాన అధికారులు చెబుతున్నారు. మామిడి దిగుబడులపై తరచూ సంభవిస్తున్న తుపానులు, శీతల పరిస్థితుల ప్రభావం పడుతోంది. సాధారణంగా హెక్టారుకు పది మెట్రిక్ టన్నుల దిగుబడి రావాలి. మంచు, తెగుళ్ళు, పురుగల దాడితో దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. దిగుబడులు తగ్గితే ఇతర రాష్ట్రాలకు ఎగు మతులు క్షీ ణించి, సామా న్యులకు మామిడి రుచులు దూర మయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాం తంలో ప్రధానంగా బంగిన పల్లి, రసాలు, కొత్తపల్లి కొబ్బరి, సువర్ణరేఖ, తోతా పురి, పండూరి

పూత మీద ఉన్న మామిడి

ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం

జిల్లా	మామిడి విస్తీర్ణం	రైతులు
తూర్పు గోదావరి	12,905	4,349
కాకినాడ	17,912	8782
అంబేద్కర్ కోనసీమ	242	351
మొత్తం	31,089	13,482

మామిడి తదితర రకాలు పండి స్తున్నారు. కొత్తపల్లి కొబ్బరి, పండూరి మామిడి పండ్లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. తోతాపురి రకం మామిడి పండ్లను కూల్ డ్రింక్స్ తయారు చేసే కార్పొరేట్ కంపెనీలు సేకరిస్తుంటాయి. మామిడి తాండ్ర తయారీలోనూ అధికంగా వినియోగిస్తారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో మామిడిని తేనె మంచు, మొగ్గ తొలుచు పురుగులు, పక్షి కన్ను, బూడిద, మసి తెగులు సోకే అవకాశం ఉంది. పచ్చిపూత దశలో పూత నిలవడానికి మందులు పిచికారీ చేస్తే సత్ఫలితాలు లభిస్తాయని ఉద్యాన వన శాఖ అధికారులు చెబుతున్నారు. పూత త్వరగా రప్పించేందుకు, ఆడపూల శాతం పెంచటానికి పొటాషియం, నైట్రేట్ పది గ్రాములు, బోరాన్ రెండు గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేయాలని అధికారులు చెబుతున్నారు.

టిడ్కో గృహాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న లబ్ధిదారులు

రుణమాఫీ హామీని అమలు చేయాలి

సిపిఎం ఆధ్వర్యంలో టిడ్కో లబ్ధిదారుల ధర్నా

ప్రజాశక్తి – అమలాపురం

ఎన్నికల సమయంలో ప్రస్తుత సిఎం నారా చంద్రబాబు టిడ్కో లబ్ధిదారులకు ఇచ్చిన 'రుణమాఫీ' హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసీరావు డిమాండ్ చేశారు. పట్టణ పేదల సొంతింటి కలను సాకారం చేస్తామన్న ప్రభుత్వాల హామీలు క్షేత్రస్థాయిలో నీటి మూటలుగా మిగిలిపోతు న్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్లవరం మండలం బోడసకుర్రు – దేవరలంక సమీపంలోని టిడ్కో గృహ సముదాయం వద్ద ఆదివారం లబ్ధిదారు లతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసీరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బ్యాంక్ రుణాలను ప్రభుత్వమే భరించి లబ్ధిదారులపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. మౌలిక వసతులు లేక ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితిలో ఉన్న లబ్ధిదారులను బ్యాంక్ అధికారులు ఇఎంఐల కోసం వేధించడం సరికాదన్నారు. వేధింపులకు పాల్పడు తున్న బ్యాంకులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీజ్ చేసిన ఫ్లాట్లను తిరిగి ఇవ్వాలి.వాయిదాలు చెల్లించలేదనే సాకుతో అధికారులు సీజ్ చేసిన ఫ్లాట్లను తక్షణమే అన్‌సీజ్ చేసి, అసలైన లబ్ధిదారులకు తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. తాగునీరు, డ్రెయినేజీ, స్కూల్ బిల్డింగ్, శ్మశాన వాటిక, హైవేకు దగ్గరగా రోడ్డు లేక బోడసకుర్రు టిడ్కో ఇళ్ల నిరుపయోగంగా మారుతు న్నాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులు నివసించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల సమస్యలను గాలికి వదిలేసి, వారిని అప్పుల ఊబి లోకి నెట్టడం దారుణమని కారెం వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి సాన ుకూల నిర్ణయం తీసుకోకపోతే, లబ్ధిదారు లందరితో కలెక్టరేట్ ముట్టడికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయ కులు చింతా వీరప్రసాద్, టిడ్కో గృహాల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పాడ నూకరత్నం చింతలపూడి దేవి, మహారాజు వెంకటలక్ష్మి,ఈ విజయలక్ష్మి,మాచర్ల వెంకటలక్ష్మి డి.శేషారత్నం, టిడ్కో గృహ లబ్ధిదారులు మహిళలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి – ముమ్మిడివరం

ముమ్మిడివరం విద్యుత్ సబ్‌స్టేషన్ 11 కెవి ఫీడర్ పరిధిలో మరమ్మతులు, కొత్త పోల్స్/లైన్లు ఏర్పాటు నిమిత్తం సోమవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు అమలాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర పంచాయతీ పరిధిలో ఆర్‌డిఎస్ఎస్ పనులు నిమిత్తం 11 కెవి ఫీడర్ పరిధిలో రెండు ఫీడర్లు, కొత్త పోల్స్/లైన్లు వేసే పనుల నిమిత్తం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లి లంక, చిన్న కొత్తలంక, గేదెల్లంక, కోమానపల్లి, వరగల్లంక, వడ్డిగూడెం, గోదాసీవారిపాలెం తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి- కె.గంగవరం

కె.గంగవరం మండలం భట్లపాలిక గ్రామంలో రూ.70 లక్షలతో నిర్మించనున్న బిటి, సిమెంట్ రోడ్డుల నిర్మాణానికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం భూమి పూజ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద మంజూరైన రూ.49.20 లక్షలతో నిర్మించనున్న బిటీ రోడ్డుకు, పిఎంఎజెవై పథకం కింద రూ.20 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తోందని అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో రూ.160 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఎంపిపి పంపన నాగమణి, పిఎసిఎస్ అధ్యక్షులు గెడ్డం పల్లపు రావు, రవ్వా నాగభూషణం, గ్రామ సర్పంచ్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం

ప్రజాశక్తి – అమలాపురం రూరల్

అమరావతిలో జనవరి 3, 4, 5 తేదీల్లో నిర్వహించే మూడోవ ప్రపంచ తెలుగు మహాసభలకు తమకు ఆహ్వానం లభించిందని అమలాపురం పట్టణం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఎస్.సంసోను ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభలకు తనకు, తన కుమార్తెలకు ఆహ్వానం రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. సిఎం నారా చంద్రబాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, సినీ ప్రము ఖులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు ఈ సభలలో పాల్గొంటారని తెలిపారు. తెలుగు తల్లికి సహస్ర కవిత నీరాజనం పేరుతో వేయి మంది కవుల తో జరగబోయే కవి సమ్మేళనంలో ఎస్.సంసోను కూలుతున్న శిఖరాలు, ఎస్.కావ్య నేను అమెరికా పోను నాన్న, ఎస్.కీర్తన చిదిమేస్తున్న బాల్యం అనే కవితలు వినిపించబోతున్నారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె.నరసింహరావు, ప్రిన్సిపల్ మనోహర్, సేవారత్న కరాటం ప్రవీణ్, జెడ్ ఉన్నత పాఠశాల గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం.విజయకుమారి తదితరులు తండ్రి, తనయలకు అభినందనలు తెలియజేశారు.

బ్యానర్లు కడుతున్న సిఐటియు కార్యకర్తలు

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి – ముమ్మిడివరం

విశాఖలో నిర్వహించనున్న అఖిల భారత సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల నాయకుడు నిమ్మకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని పలు ముఖ్య కూడలిల్లో బ్యానర్లు కట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, కె.లక్ష్మణ్‌రావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

ముక్కోటి ఉత్సవాలకు ఎంఎల్ఎకు ఆహ్వానం

ప్రజాశక్తి – ఆలమూరు

స్థానిక ఆలమూరు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి ఆలయం లో ఈనెల 30న జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు ఎంఎల్ఎ బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇన్‌ఛార్జి బండారు శ్రీనివాస్‌లను ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఇఒ నరేంద్రకుమార్ ఆహ్వానించారు. ఆదివారం వాడపాలెంలో వారిద్దరినీ వేర్వేరుగా వారి నివాసాలలో కలు సుకుని ముక్కోటి రోజున స్వామిని దర్శించు కోవాలని కోరామ న్నారు. సానుకూలంగా స్పందించారని దర్శ నానికి వచ్చేందుకు వారు అంగీకరించారన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

ప్రజాశక్తి – ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన ఇస్తోందని అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలోని స్థానిక డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన సముదాయ నిర్మాణానికి ఎంపి హరీష్, ఎంఎల్ఎ సుబ్బరాజు భూమి పూజ చేశారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఎంపి హరీష్, ఎంఎల్ఎ సుబ్బరాజు మాట్లాడుతూ మెరుగైన విద్యా వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధ్యాన్యతనిస్తుందని స్తోందన్నారు. విద్యార్థులకు అవసరమైన విద్యా మౌలిక సౌకర్యాలను కల్పించేందుకు కెనరా బ్యాంకు సిఎస్ఆర్ నిధులు రూ. కోటి, అనంద్ గ్రూప్ ఛైర్మన్ ఉద్దరాజు కాశి విశ్వనాథరాజు సుమారు రూ.25 లక్షల సాయంతో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు పాటించి, త్వరిత గతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, కెనరా బ్యాంకు డిజిఎం బిఎస్.అనంత పద్మనాభ రాజు, ఎజిఎం ఆర్.గణేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎంఎల్ఎ

ఆలయ పునర్నిర్మాణానికి రూ 2.22 లక్షల విరాళం

ప్రజాశక్తి – మామిడికుదురు

మగటపల్లిలో పునర్నిర్మించనున్న శ్రీ సీతారామాలయానికి అంబాజీపేట మండలం ముక్కామల సర్పంచ్ బండారు వెంకటలక్ష్మి కుమారుడు బండారు శివకుమార్ రూ 2,22,222 విరాళంగా అందించారు. మగటపల్లికి చెందిన సూరి సెట్టి బాబి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో ఈ విరాళం ఆలయ కమిటీకి అందజేశారు. భారీ విరాళం అందించిన దాత శివకుమార్ ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శేఖర్, పిల్లా శీను, బొలిశెట్టి సతీష్, సూరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న దాత శివకుమార్

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

తణుకుకు చెందిన ఓగిరెడ్డి శ్రీని వాసరెడ్డి, సుగుణ దంపతులు ఆదివారం అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామిని దర్శించు కున్నారు. నిత్యాన్న ప్రసాద ట్రస్ట్‌కు రూ.10,116 విరాళముగా సమర్పి ంచారని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణరాజు తెలిపారు వీరికి దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త మొల్లేటి లక్ష్మీనారా యణ(చక్రి) స్వామివారి చిత్రపటం అందజేశారు.

దాతకు స్వామి వారి చిత్రపటం అందజేస్తున్న చక్రి

కాటన్ సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి – రామచంద్రపురం

అపర భగీరథుడిగా పేరుగాంచిన సర్ ఆర్థర్ కాటన్ సేవలు చిరస్మరణీయమనిరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలోని మసకపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కాటన్ విగ్రహాన్ని మంత్రి సుభాష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాటన్ గోదావరి, కృష్ణ నదులపై ఆనకట్టలు, నిర్మాణం ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. దూరదృష్టి గల ఇంజనీర్ అని, రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వ్యవసాయాభివృద్ధే లక్ష్యంగా పనిచేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. గోదావరి డెల్టా ఛైర్మన్ మూరలచెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ కాటన్ దూర దృష్టితో ఆనకట్టలు నిర్మించారన్నారు. గోదావరి డెల్టా ప్రాంత రైతాంగం, ప్రజలు సర్ ఆర్థర్ కాటన్ కు రుణపడి ఉంటారన్నారు కాటన్ సేవలు స్మరించు కోవడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి పేరా బత్తుల రాజశేఖర్, టిడిపి మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, రేవు శ్రీను, సొసైటీ డైరెక్టర్లు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



మసకపల్లిలో కాటన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సుభాష్

జిల్లాలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి – అమలాపురం

జిల్లా ఎస్పి రాహుల్ మీనా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లకు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిరోధించడం, రౌడీ షీటర్లు పాత నేర చరిత్రను విడిచిపెట్టి, మంచి జీవనం గడిపేలా వారికి మార్గనిర్దేశం చేయడం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని , నేరాలకు దూరంగా ఉంటూ గౌరవప్రదమైన జీవనోపాధిని ఎంచుకోవాలని వారికి పోలీసులు తెలియజేశారు. ఎస్పి రాహుల్ మీనా మాట్లాడుతూ జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలకు తావు లేకుండా చూస్తామని, నేరాలకు పాల్పడే వారిపై, పాత నేరాలను పునరావృతం చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. కౌన్సిలింగ్ ద్వారా రౌడీషీటర్లు వారి ప్రవర్తనను మార్చుకుంటారని ఆశిస్తున్నామని ఎస్పి తెలిపారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి – ఉప్పలగుప్తం

విలసవిల్లి అశోక్ నగర్ లో ఆదివారం బిషప్ నున్న ప్రభు కుమార్ అధ్యక్షతన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సర్పంచ్ సలాది ఊర్మిళదేవి, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్ పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సవరపు జయరాజు, పెదపూడి నాగభూషణం, కూనవరపు బాబులు, ఎల్.సురేష్ బాబు, కొడమంచలి నాగరాజు, తవిటికి ప్రసాద్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న విలసవిల్లి సర్పంచ్ ఊర్మిళదేవి, సతీష్ దంపతులు

పురస్కారం అందుకుంటున్న రామకృష్ణ

ప్రతిభా పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి – అమలాపురం

గుంటూరులోని కెవిఆర్, జయలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ సభలో కొండుకుదురు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం అమలాపురానికి చెందిన అబ్బిరెడ్డి రామకష్ణకు ఫిజికల్ సైన్స్‌లో ప్రతిభా పురస్కారం లభించింది. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణ రావు, మాజీ ఎంఎల్‌సి గేయానంద్, రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ తదితరులు రామకృష్ణకు అవార్డు అందజేసి సన్మానిం చారు. అవార్డు గ్రహీత రామకృష్ణను డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జెవివి గౌరవధ్యక్షులు డాక్టర్ ఇఆర్.సుబ్రహ్మణ్యం, అధ్యక్ష, కార్యదర్శులు జె.సత్యనారాయణ, వివేకానంద ప్రసాద్, యుటియఫ్ నాయకులు బిఎన్. వెంకటేశ్వ రరావు తదితరులు అభినందించారు.

పంపిణీ చేస్తున్న సర్పంచ్ వర ప్రసాదరావు

లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సామగ్రి అందజేత

ప్రజాశక్తి – ఆలమూరు

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మూలస్థానంలో లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టౌవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను వెంకట సూర్య హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చినబాబు, సర్పంచ్ లంక వరప్రసాదరావు ఆదివారం పంపిణీ చేశారు. వెంకట సూర్య హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీస్ ద్వారా 34 మందికి వారు స్థానిక నాయకులతో కలిసి సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామగ్రి అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన గ్యాస్ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గ్యాస్ సామగ్రిని పొందిన లబ్ధిదారులు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు, లబ్ధిదారులు, హెచ్.పీ గ్యాస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి – యంత్రాంగం

కాంగ్రెస్ పార్టీ దినోత్సవాన్ని ఆదివారం ఆ పా ర్టీ నాయకులు,కార్యకర్తలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. పలువురు నాయకులు ప్రసంగించారు.

అమలాపురం: స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన ఆదివారం జరిగిన కార్యక్రమంలో వంటెద్దు బాబి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమలాపురం నియోజకవర్గ కన్వీనర్ అయితాబత్తుల సుభాషిణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. పిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కొత్తూరు శ్రీనివాసరావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిసిసి మాజీ ఉపాధ్యక్షులు ముషి ణి రామకృష్ణారావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బిసి నాయకులు కుడిపూడి శ్రీనివాసరావు, రూరల్ మండలం అధ్యక్షులు ఏలేశ్వరం రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుగ్గు ప్రసాద్, మహబూబ్ షకిలా, పేరి శర్మ, జోగి అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** స్థానిక బస్టాండ్ కూడలిలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు అప్పన శ్రీ రామకృష్ణ జెండా ఆవిస్కరించారు. కాంగ్రెస్ పార్టీ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసింద న్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు నీతిపూడి బాలసత్యనారాయణ, మండల వైస్ ప్రెసిడెంట్ బత్తుల సురేష్ బాబు, అడబాల రాము, వానరాశి దుర్గారావు, వానరాశి దొర బాబు.తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం, మండపేట:** మండపేట లోని కలువ పువ్వు సెంటరు వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన భారత జాతీయ కాంగ్రెసు పార్టీ జెండా స్థూపాన్ని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సభ్యులు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగరవేశారు . ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాడిశెట్టి సత్యనారాయణ, గేదెల శ్రీనివాస్, అలమండ సూరిబాబు, ముగ్గుల శ్రీను, పర్వతిన వీర వెంకట సత్యనారాయణ చౌదరి ,చింతా వెంకట రెడ్డి,కుచ్చు బాబీ, వల్లభదాసు చిన్న, గంద్రోతుల రామచంద్ర రావు, తదితరులు, పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో ఆదివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవాన్ని పార్టీ మండల అధ్యక్షుడు దివి వెంకన్న బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. జరిగాయి. ముఖ్య అతిధిగా విచ్చేసిన నియోజకవర్గ కో ఆర్డినేటర్ పాలేపు ధర్మారావు, వడ్డి నాగేశ్వరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంటి.ప్రసాద్, గోడి భాస్కరరావు, మెండి కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

శ్రీనివాస్‌కు సివి.రామన్ ప్రతిభ పురస్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

గుంటూరు కెవిఆర్, విజయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సివి.రామన్ ప్రతిభా పురస్కారం సైన్స్ ఉపాధ్యాయులు బుద్ధా శ్రీనివాస్‌కు లభించింది. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్, మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ వర్మ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారం అందుకుంటున్న శ్రీనివాస్

మామిడి పూతపై మంచు కత్తి

- మామిడి పూతకు మంచు దెబ్బ..
- తెగుళ్ల బారిన తోటలు
- ఉమ్మడి జిల్లాలో 31,089 ఎకరాల్లో సాగు
- అధికమవుతున్న పెట్టుబడులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరంప్రతినిధి

మామిడి తోటలను మంచు దుప్పటి కప్పేస్తోంది. వాతావరణ మార్పులు ఫలరాజంపై పగబట్టాయి. రాత్రి వేళల్లో కురుస్తున్న మంచు తరచూ సంభవిస్తున్న తుపానుల ప్రభావంతో సోకే తెగుళ్లు, ఆశించే పురుగుల కారణంగా మామిడి తోటలపై రైతులు అధిక పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. ఆరుగాలం శ్రమించి అప్పులు చేసి పెట్టుబడులు పెట్టినా ఏ మేరకు దిగుబడులు లభిస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 13,482 మంది రైతులు 31,089 ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు. ఇందులో అత్యధికంగా మెట్ట ప్రాంతంలోనే సాగవుతోంది.

మామిడి పూత రావడంలేదు

మామిడి పూత రావటంలేదు. పదిచెట్లకు రెండు లేక మూడు చెట్లకు మాత్రమే పూత వస్తోంది. పూత, పిందెలు వచ్చేందుకు, తెగుళ్లు, పురుగుల నివారణకు అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టాల్సి వస్తోంది. హెక్టారుకు రూ.50 వేలకు పైగా పెట్టుబడి అయింది. ఇప్పుడిప్పుడే పూత వస్తోంది. కోత, రవాణా ఛార్జీలకు పెట్టుబడులు పెట్టాల్సి ఉంది. ఆశించిన స్థాయిలో దిగుబడులు, గిట్టుబాటు ధర లభిస్తే పెట్టుబడి నష్టాలను అధిగమించి కొంత లాభాలు వస్తాయి.

- పి.వెంకన్నబాబు, మామిడి రైతు, చక్రద్వారబంధం, రాజానగరం.

సాధారణంగా రెండు విడతల్లో పూత వస్తుంది. డిసెంబరు, జన వరి మధ్య పూత వచ్చి ఆ తర్వాత పిందెలు రావాలి. ఈ సంవ త్సరం ఇప్పటి వరకు ఎక్కడా పూత కన్పించడం లేదు. మొక్కతోటల్లో అరకొరగా కనిపిస్తోందని ఇది ఒకటి రెండు శాతం కంటే ఎక్కువ ఉండదని రైతులు చెబుతున్నారు. కొంత మంది సన్న, చిన్న కారు రైతులు ఫలసాయానికి ముందుగానే తోటలను ఎకరా రూ.12 వేల నుంచి రూ.15 వేల కౌలుకు విక్రయిస్తున్నారు. మొదట విడతలో పూత కనిపించకపోయినా వాతావరణంలో వచ్చే మార్పుతో రెండో విడతలో పూత విచ్చుకునే అవకాశం ఉండదని ఉద్యాన అధికారులు తెలిపారు. చీడపీడలను నివారించి మేలైన యాజమాన్య పద్ధతులు చేపడితే నాణ్యతగల మంచి దిగుబడులు వస్తాయని ఉద్యాన అధికారులు చెబుతున్నారు. మామిడి దిగుబడులపై తరచూ సంభవిస్తున్న తుపానులు, శీతల పరిస్థితుల ప్రభావం పడుతోంది. సాధారణంగా హెక్టారుకు పది మెట్రిక్ టన్నుల దిగుబడి రావాలి. మంచు, తెగుళ్ళ, పురుగల దాడితో దిగుబడులు తగ్గే అవకాశం ఉంది. దిగుబడులు తగ్గితే ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు క్షీణించి, సామాన్యులకు మామిడి రుచులు దూరమయ్యే అవకాశం ఉంది. ఈ ప్రాంతంలో ప్రధానంగా బంగినపల్లి, రసాలు, కొత్తపల్లి కొబ్బరి, సువర్ణరేఖ, తోతాపురి, పండూరి మామిడి తదితర రకాలు పండి స్తున్నారు. కొత్తపల్లి కొబ్బరి, పండూరి మామిడి పండ్లకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. తోతాపురి రకం మామిడి పండ్లను కూల్ డ్రింక్స్ తయారు చేసే కార్పొరేట్ కంపెనీలు సేకరిస్తుంటాయి. మామిడి తాండ్ర తయారీలోనూ అధికంగా వినియోగిస్తారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితుల్లో మామిడిని తేనె మంచు, మొగ్గ తొలుచు పురుగులు, పక్షి కన్ను, బూడిద, మసి తెగులు సోకే అవకాశం ఉంది. పచ్చిపూత దశలో పూత నిలవడానికి మందులు పిచికారీ చేస్తే సత్ఫలితాలు లభిస్తాయని ఉద్యాన వన శాఖ అధికారులు చెబుతున్నారు. పూత త్వరగా రప్పించేందుకు, ఆడపూల శాతం పెంచటానికి పొటాషియం, నైట్రేట్ పది గ్రాములు, బోరాన్ రెండు గ్రాములు నీటిలో కలిపి పిచికారి చేయాలని అధికారులు చెబుతున్నారు.

పూత మీద ఉన్న మామిడి

ఉమ్మడి జిల్లాలో సాగు విస్తీర్ణం

జిల్లా	మామిడి విస్తీర్ణం	రైతులు
తూర్పు గోదావరి	12,905	4,349
కాకినాడ	17,912	8782
అంబేద్కర్ కోనసీమ	242	351
మొత్తం	31,089	13,482

కాకినాడ రూరల్ పారిశ్రామిక ప్రాంతంలో ప్రచార జాతా

సిఐటియు మహాసభ ప్రచార జాతా ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాతాని ఆదివారం సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులు ఎరుబండి చంద్రావతి, సహాయ కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ మాట్లాడుతూ 1970 మే 30 కార్మికవర్గ ఐక్యత కోసం సిఐటియు ఏర్పడి నేటికీ 55 ఏళ్ళు పూర్తిచేసుకుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో మొదటిసారి జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్మిక వర్గ పోరాటాలలో కాకినాడ జిల్లాకు, భారత దేశానికి ప్రత్యేక స్థానం ఉందని, చికాగో పోరాటానికంటే 24 ఏళ్ల ముందే హౌరా రైల్వే కార్మికులు 8 గంటల పనిదినం కోరుతూ మొట్టమొదటి సమ్మె చేసిన విషయాన్ని గుర్తు చేశారు. స్వాతంత్ర సంగ్రామ పిలుపుని అందుకుని బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ కార్మికవర్గం చేసిన పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను స్వతంత్ర పోరాటంలో ఏ పాత్రలేని బిజెపి, ఆర్ఎస్ఎస్, మోడీ ప్రభుత్వం తొలగిస్తానంటే ఏ ఒక్క కార్మికుడు చూస్తూ ఊరుకోడని హెచ్చరించారు. జనవరి 4న చలో విశాఖకు వేలాదిగా కార్మికవర్గం కాకినాడ నుంచి తరలిరావాలని, ఈ మహాసభ అనంతరం మోడీ తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, కోశాధికారి మలకా రమణ, ఉపాధ్యక్షులు కె.సత్తిరాజు, వర్కింగ్ కమిటీ సభ్యులు పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, అప్పారావు, మెడికల్ రిప్రజెంటేటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, కాకినాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు స్వామి, వర్మ, చంద్రరావు, చెక్కల వేణి తదితరులు పాల్గొన్నారు.

జాతా సాగిందిలా..

కలెక్టరేట్ వద్ద ప్రారంభమైన జాతా నగరంలోని వార్ఫు రోడ్డు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా కుంభాభిషేకం వద్దకు చేరుకుని అక్కడ మత్స్యకారుల వద్ద ప్రచారం చేసిన అనంతరం కాకినాడ సి పోర్ట్, డీప్ వాటర్ పోర్టులకు వెళ్ళింది. అక్కడ వందలాదిమంది పోర్టు కార్మికుల మధ్య జాతా విశిష్టతను తెలియజేస్తూ అఖిలభారత మహాసభల గురించి సిఐటియు నేతలు ప్రచారం చేశారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను వివరించారు. ఆ తర్వాత కల్పనా సెంటర్, మెయిన్ రోడ్డు, దేవాలయం వీధి, బాలాజీ చెరువు, జిల్లా పరిషత్ సెంటర్ల మీదుగా బానుగుడి చేరుకుంది. ఈ సందర్భంగా ఆటో యూనియన్లు, హమాలీ కార్మికులు, రిక్షా కార్మికులు, మత్స్యకారులు, గూడ్స్ వేన్ కార్మికులు జాతా సందర్భంగా హాజరై పాల్గొన్నారు. అనంతరం కాకినాడ రూరల్ లో ఉన్న పారిశ్రామిక ప్రాంతాలలో జాతా కొనసాగింది. వలసపాకల, సూర్యారావు పేట, వాకలపూడి, రమణయ్యపేట, సర్పవరం తదితర గ్రామాలలో ఉన్న వివిధ పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో జాత ప్రచారాన్ని నిర్వహించింది ఈ సందర్భంగా ఆయా పరిశ్రమలలో పనిచేస్తున్న పలువురు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. సిఐటియు అఖిలభారత మహాసభ సందర్భంగా భారీ బహిరంగ సభ, ర్యాలీకి హాజరుకావాలని కార్మికులకు జాతా నాయకులు విజ్ఞప్తి చేశారు.

పలువురికి ఘన సత్కారం

ప్రజాశక్తి - గండేపల్లి

టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్‌ను మండలానికి చెందిన పలువురు కాకినాడలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గ టిఎన్‌టియుసి అధ్యక్షులు పసుమర్తి కృష్ణ, సొసైటీ డైరెక్టర్ గొల్లపల్లి అన్నవరం, గండేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు కలిసి సన్మానం చేశారు. అలాగే జ్యోతుల నవీన్‌తోపాటు, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కందుల చిట్టిబాబు, టిడిపి జిల్లా కార్యలయ కార్యదర్శిగా ఎన్నికైన కోర్పు సాయితేజలను గ్రామ టిడిపి అధ్యక్షుడు బొల్లంరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో వారిని కలుసుకుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంపాటి రాజు, చంద్రు బ్రహ్మారాజు, పోతుల బుల్లిదొర, మాసిన బాబురావు, పైల వెంకన్న, తణుకు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కందుల చిట్టిబాబును సత్కరిస్తున్న టిడిపి నాయకులు

పోర్టులో శుభ్రత కార్యక్రమం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక పోర్టులో ఆదివారం క్లీనింగ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. కోకనాడ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఎపి మారిటైమ్ బోర్డు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు గాదం చంద్రశేఖర్ మాట్లాడుతూ కాకినాడ పోర్టులో ఎక్కడ చూసినా అపరిశుభ్రత నెలకొని ఉందన్నారు. అందుకే శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పోర్టు పరిశుభ్ర పరిచే కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్, స్టీవెడోర్స్ అసోసియేషన్, స్టీమర్ ఏజెంట్లు, షోర్ వర్కర్స్ యూనియన్, హెచ్ఎంఎస్ బార్జ్ వర్కర్స్ యూనియన్, తవ్వింగ్ వర్కర్స్ యూనియన్, తవ్వింగ్ మాస్టర్స్ అసోసియేషన్, స్టీవెడోర్ వర్కర్స్ యూనియన్, లారీ వర్కర్స్ యూనియన్, సర్వేయర్లు, షిప్ చాండ్లర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లీనింగ్ ఆపరేషన్ లో పాల్గొన్న యూనియన్ల నాయకులు

ఘనంగా బాదం ఐ బ్యాంక్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ 19వ వార్షికోత్సవ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ జె నరసింహ నాయక్ పాల్గొని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న 4 ప్రధాన బ్యాంకుల్లో బాదం ఐ బ్యాంక్ ఒకటిగా ఉండటం నగరానికి గర్వకారణమని అన్నారు. జిల్లా అందత్వ నివారణ డిపిఎం డాక్టర్ వి.శ్రీవిద్య మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి కార్నియల్ అందత్వ నివారణకు బాదం ఐ బ్యాంకు కృషి మరువలేనిదని అన్నారు. ఈ సందర్భంగా ఐ బ్యాంక్ ఛైర్‌పర్సన్ దామెర్ల విజయలక్ష్మి, వైస్ ఛైర్మన్ కొల్లేపల్లి మురళీకృష్ణ, కార్యదర్శి బాదం బాలకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఎం.రజనికుమారి, ట్రెజరర్ దాసరి సాయికృష్ణ మాట్లాడారు. నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇతరులకు వెలుగునివ్వవచ్చని, ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి కళ్లను దానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైడా వెంకట నారాయణ, బాదం చంద్రశేఖర్, వెంకట సూర్యారావు, శంకరరావు, దాట్ల రవి, రావుల శ్రీరామ్, లయన్ ఎస్ చంద్రశేఖర్, వాడ్రేవు రవి, గొల్లపూడి కష్ణమూర్తి, జివిఎస్ గాంధీజీ, ప్రగడపాటి కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

కార్నియాలను సేకరణ చేసే వారిని సత్కరిస్తున్న నిర్వాహకులు

200 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని బలరామపురంలో కాకినాడ టైమ్స్ గ్రూపు సౌజన్యంతో స్ఫూర్తి ప్రసాద్ సహకారంతో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ శివ కుంద్రపు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పైల పైడిరాజు, టిడిపి మండల అధ్యక్షులు తమరాన సత్యనారాయణ, కత్తిపూడి బుచ్చి సీతయ్యమ్మ మహారాణి సత్రం ఛైర్మన్ శ్రీసోమరౌతు చంద్రమౌళి, సర్పంచ్ పైల సీత, ఎంపిటిసి శ్రీసోమరౌతు రవి, నాయకులు పైలనాయుడు పాల్గొన్నారు.

వైద్య సేవలందిస్తున్న డాక్టర్ కుంద్రపు శివ

విజయవంతంగా ముగిసిన ఎస్ఎఫ్ఐ కల్చరల్ ఫెస్ట్

ప్రజాశక్తి - కాకినాడ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్ విజయవంతంగా జరిగాయి. రెండో రోజు ఆదివారం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టివిజి.చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ నుంచి అధ్యయనం పోరాటం అనే అంశం తనని చాలా స్ఫూర్తి కల్గించిందన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. సోనీ మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి ఎస్ఎఫ్ఐ నాయకురాలిగా ఉన్నానని, ఎస్ఎఫ్ఐలో ఉండటం వలన మంచి విలువలను నేర్చుకున్నానని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ మాట్లాడుతూ విద్యార్థి సంఘాలలో ఎన్ని సంఘాలు ఉన్నా విద్యార్థికి సమస్య అంటే వెంటనే పరిష్కరించే సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. డివైఎఫ్ఐ మాజీ నాయకులు రవికుమార్, మల్లికా, విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి ఫెస్టుల వల్ల మంచి నాయకత్వ లక్షణాలు వస్తాయని, ఎస్ఎఫ్ఐ సమాజం పట్ల బాధ్యతను, దేశ భక్తిని నేర్పించిందన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి టి.రాజా మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులను ఒత్తిడికి గురి చేసేలా విద్యా బోధన జరుగుతుందన్నారు. తెలుగు ప్రొఫెషనల్ వింగ్ జిల్లా అధ్యక్షులు వనమాడి మోహన్‌వర్మ మాట్లాడుతూ కల్చరల్ ఫెస్ట్ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. లైఫ్ లైన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ భానుమతి మాట్లాడుతూ ఇటువంటి కల్చరల్ ఫెస్ట్‌ల వలన విద్యారులు మానసికంగా, భౌతికంగా ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ రెండు రోజుల కల్చరల్ ఫెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను బహుకరించారు. రెండురోజుల కార్యక్రమంలో వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు అన్నారు.

మాట్లాడుతున్న తెలుగు ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు మోహన్ వర్మ

ఫెస్ట్‌లో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ అన్నారు. మండలంలోని లింగంపర్తి గ్రామంలో నిర్మించిన గొంతిరెడ్డి రవికుమార్ ఇండోర్ స్టేడియంను ఆమె ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడల్లో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా అనేక అవకాశాలు లభిస్తాయన్నారు. ఎంపిపి గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో షటిల్, బ్యాట్మెంటన్ ఆడేందుకు ఇండోర్ స్టేడియంను నిర్మించడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు, నాయకుల బి.గోపాలకృష్ణ, ఎం.నారాయణస్వామి, పి.శ్రీను పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

సత్యనారాయణకు ఘన సత్కారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎపిఎన్‌జిఒ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మాకినీడి నాగ సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఆదివారం స్థానికంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు తాలూకా సంఘం మాజీ అధ్యక్షులు రామిశెట్టి రాంబాబు ఇతర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణను పూలమాలలు, శాలువా వేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వల రాజా, జె.శ్రీనివాస్, పిఎస్.రామకృష్ణ, కెవి.అప్పారావు, ఎం.చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



సత్యనారాయణను సత్కరిస్తున్న నాయకులు

ఫిట్ ఇండియా సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - సామర్లకోట, జగ్గంపేట

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఆదివారం సైకిల్ యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీహరిరాజు, సిఐ కృష్ణభగవాన్ పాల్గొని మాట్లాడారు. యువతలో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు, క్రమశిక్షణ, బాధ్యతాయుత జీవనం, తల్లిదండ్రుల సంరక్షణలో సరైన మార్గదర్శకత్వంతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని వివరించారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఎన్నో విజయాలు సాధించవచ్చని, మానసికంగా మరియు శారీరకంగా దఢంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఎఎస్ఐలు, హెచ్‌సిలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జగ్గంపేటలో ఫిట్ ఇండియా కార్యక్రమంలో పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ నుంచి కాకినాడ రోడ్డు వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిల్ హాలులో సోమవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే ఈ సమావేశంలో అజెండాలోని 4 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. తొలుత కాంట్రాక్టు సమావేశం అనంతరం సాధారణ సమావేశం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మండలంలోని వాకతిప్ప జడ్‌పి హైస్కూల్లో హెచ్‌ఎం ఎస్‌విఎస్.ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం బాల్య వివాహాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం మండల లీగల్ సర్వీస్ అథారిటీ ప్యానెల్ న్యాయవాదులు దాసరి రమేష్ బాబు, వాసంశెట్టి అప్పారావు, పారా లీగల్ వాలంటర్ నూలు వరలక్ష్మి పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహం పిల్లల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జనవరి 1న సైన్స్ రంగోలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జనవరి 1న సైన్స్ రంగోలి నిర్వహిస్తున్నట్లు పిసిసి అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను బుద్దా శ్రీనివాస్ పర్యవేక్షిస్తారన్నారు. ఒకటవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు పోటీ జరుగుతుందన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

మరిడమ్మ ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ ఆలయంలో ఆదివారం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఆలయానికి వచ్చే యాత్రికులకు దాతల సహాయంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు ఐవి.ప్రసాద్‌శర్మ, ఎన్‌వి.అవధాని, శంకర్, ఆశాదులు రాయి నాని, రామచంద్రప్రసాద్, సిబ్బంది ఎస్.రమణ, గద్దె క్రాంతివీర్, వరహాలు, శివ పాల్గొన్నారు.

కార్టూ 'నిజం'



జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని ఆపాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెద్దాపురం మండలం ఆనూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిరుపేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో నిర్మిస్తున్న జిందాల్ పవర్ ప్లాంట్‌ను వెంటనే నిలిపేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నిర్మిస్తే వాయు, నీరు, నేల, కలుషితం అయిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వపర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రజలకు శ్వాస కోస వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధుల భారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీసంఘం, పిడిఎస్‌యు, ఐఎఫ్‌టియు, పిఒడబ్ల్యు సంఘాల నాయకులు పైడిమల్ల నాగరాజు, గానుగుల అప్పారావు, యమునా, శిరీష, అనే లావమ్మ, నూకమ్మ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

మద్యం అధిక ధరలపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సామర్లకోట

మద్యం వ్యాపారులు సిండికేట్‌గా మారి మద్యాన్ని అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారని తహాశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డికి కౌన్సిలర్ నేతల హరిబాబు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మద్యం వ్యాపారులంతా సిండికేట్‌గా మారి మద్యం ధరలను ఒక్కో బాటిల్‌పై రూ.20 వరకూ ధర పెంచి విక్రయాలు జరుపుతున్నారని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి ప్రభుత్వ ఎంఆర్‌పి ధరలకే మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎంఇఒ శివరామకృష్ణ దంపతులను సత్కరిస్తున్న రంగనాగ్

శివరామకృష్ణ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి - సామర్లకోట

గత 30 ఏళ్లు గా విద్యారంగానికి సేవలందించి ఎంఇఒగా రిటైర్ అవుతున్న వై.శివరామకృష్ణయ్య సేవలు ఆదర్శనీయమని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ కొనియాడారు. ఆదివారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లోని రైతు భవన్‌లో ఈ నెలాఖరుతో రిటైర్ అవుతున్న శివరామకృష్ణయ్యకు వీడ్కోలు సభను నిర్వహించారు. ఎంఇఒ-2 పి.పుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో ఉన్నత సేవలు అందించి విద్యాశాఖ అధికారిగా ఉత్తమంగా రాణించారని అన్నారు. అనంతరం శివరామకృష్ణయ్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, జడ్‌పిటిసి ఎలిశెట్టి అమతానరేష్, తెలుగురైతు పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ పాలకుర్తి శ్రీనుబాబు, టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, తోటకూర శ్రీనివాసరావు, గుమ్మళ్ల రామకష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రెండు ఇసుక లారీల స్వాధీనం

ప్రజాశక్తి-తాళ్లపూడి

నకిలీ వే బిల్లులతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను స్వాధీనం చేసుకున్నామని జిల్లా మైన్స్ అధికారి డి.ఫణి భూషణ్ రెడ్డి తెలిపారు. జిల్లా గనులు అండ్ భూగర్భ శాఖ, టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా శనివారం తెల్లవారుజామున తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో ఆకస్మికంగా నిర్వహించిన దాడుల్లో ఈ లారీలను స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. నకిలీ ఇసుక వే బిల్లులు జారీ చేసినట్లు గుర్తించడంతో చట్ట ప్రకారం తగిన సెక్షన్ల కింద చర్యలు తీసుకునేందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తాళ్ల పూడి పోలీస్ స్టేషన్ అధికారులను కోరినట్లు తెలిపారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో చాగల్లుకు చెందిన వస్త్రాల మానస రెండు రోజుల క్రితం భర్తతో గొడవపడి ఇంటి నుంచి ఆమె భర్త దేవదాసు ఫిర్యాదు మేరకు చాగల్లు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిస్తే చాగల్లు పోలీస్‌స్టేషన్‌కు లేదా తన ఫోన్ నెంబర్ 9440796662కు సమాచారం ఇవ్వాలన్నారు.

పేకాట, కోడిపందేలపై దాడి పది మంది అరెస్ట్

ప్రజాశక్తి-కొవ్వూరు

కొవ్వూరు మండలం కుమారదేవంలో కోడిపందేలు ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఆదివారం అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. వీరి నుంచి రూ.1610 నగదు, రెండు కోళ్లు, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కొవ్వూరు మండలం మద్దూరు- ధారవరం మధ్య పొలాల్లో పేకాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వీరి నుంచి రూ.7800 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

గొల్లలగుంటలో..

జగ్గంపేట : మండలంలోని గొల్లలగుంటలో నిర్వహిస్తున్న కోడిపందేలపై ఎస్ఐ టి.రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.5,060 నగదు, 2 కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. ఎక్కడైనా కోడిపందే, గుండాట, పేకాట, బొమ్మ బొరుసు వంటి జూద క్రీడలు నిర్వహిస్తుంటే 9494933233 నంబరుకు సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక టవర్ కాలనీ ఏరియాలో పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారంతో ఎస్ఐ రఘునాథరావు తన సిబ్బందితో దాడి చేసి 5 గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ. 5,600 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు.

ర్యాష్ డ్రైవింగ్‌పై రూ.11500 జరిమానా

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని రాజగోపాల్ సెంటర్లలో మోటార్ సైకిల్ వేగంగా నడిపి, సైలెన్సర్ మార్చి తీవ్రమైన ధ్వని చేస్తూ వెళ్లిన యువకుడిని అదుపులో తీసుకున్నామని రామచంద్రపురం ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. యువకుని వాహనానికి రూ.11500 జరిమానా విధించామని ఆయన తెలిపారు. ఎవరైనా సరే పట్టణ పరిధిలో వాహనాలను అతివేగ నడపడం లేదా సైలెన్సర్లు తీసి నడపడం వేరొక సైలెన్సర్‌తను వాహనానికి తగిలించి నడిపి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామన్నారు.

గోదావరిలో పడి వృద్ధుని మృతి

ప్రజాశక్తి-మామిడికుదురు

పెదపట్నంలంకలో ఆదివారం ప్రమాదవశాత్తు గోదావరిలో పడి గెద్దం వారి పేటకు చెందిన గెద్దం సంజీవరావు (65) మరణించాడు. చెందారు. మృతుని కుమారుడు రాజారావు ఫిర్యాదుపై నగరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తన తండ్రి బహిర్భూమికి వెళ్లి గోదావరిలో పడి మరణించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం రాజోలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాబీ సేవలకు గుర్తింపు

ప్రజాశక్తి - తాళ్లరేవు

నేత్రదానం చేసేలా ప్రోత్సహిస్తున్న సామాజిక కార్యకర్త ధూళిపూడి బాబిని బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు ఉత్తమ సామాజిక కార్యకర్తగా గుర్తించింది. ఆదివారం కాకినాడలో బాదం బాలకృష్ణ ఐ బ్యాంకు 19వ వార్షికోత్సవంలో బాబిని అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. ఉత్తమ సామాజిక కార్యకర్తగా ఆ సంస్థ ప్రకటించింది.

దుర్గమ్మ ఆలయానికి పెరిగిన రద్దీ

ప్రజాశక్తి - గండేపల్లి

మురారి గ్రామ శివారున ఉన్న దుర్గమ్మ ఆలయానికి ఆదివారం యాత్రికులు పోటెత్తారు. అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆలయ ప్రాంగణంలో వంట వార్పు చేసుకుని కుటుంబ సమేతంగా ఆనందంగా గడిపారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ శివ నాగబాబు సిబ్బంది గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు.

విజేతలకు ట్రోఫీ బహూకరణ

ప్రజాశక్తి - రావులపాలెం

మాజీ వైస్ ఎంపిపి దండు సుబ్రహ్మణ్యేశ్వర వర్మ ఆధ్వర్యంలో దండు సాయి ఆకాష్ వర్మ మెమోరబుల్ టోర్నమెంట్ 10వ రాష్ట్ర స్థాయి నెట్ బాల్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేత జట్టుకు బహుమతిని వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆదివారం అందజేశారు. రెండు రోజులుగా జరుగుతున్న టోర్నీ ఆదివారంతో ముగిసింది. విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చిర్ల జగ్గిరెడ్డితోపాటు, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయెల్, మాజీ ఎంపి మార్గాని భరత్‌రామ్, మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీలలో విజేతలుగా నిలిచిన తూర్పుగోదావరి జిల్లా మెన్స్ టీం, కృష్ణా జిల్లా ఉమెన్స్ టీమ్‌లకు జగ్గిరెడ్డి ట్రోఫీలను అందజేశారు.

వంద శాతం ఫలితాలే లక్ష్యం

'ప్రజాశక్తి' ముఖాముఖిలో డిఐఇఒ శారద

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

'ఇంటర్మీడియట్‌లో నూరు శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంకల్ప్ -2026కు శ్రీకారం చుట్టింది. ఈ కార్యాచరణను నవంబరు 24న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రారంభించాం. ఇది ఫిబ్రవరి 20వ తేదీ వరకు కొనసాగనుంది. విద్యార్థుల్లో అభ్యసన లోపాలు గుర్తించి, వారిలో సామర్థ్యాలను మెరుగు పరచడం, నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం 'సంకల్ప్' ముఖ్య లక్ష్యం' అని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి(డిఐఇఒ) శారద అన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 50 రోజుల కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు. ఇంటర్ విద్యా విధానం, పరీక్షల నిర్వహణలో వచ్చిన వచ్చిన మార్పులపై ఆమె ప్రజాశక్తి ముఖాముఖీలో పలు అంశాలను వివరించారు.

జిల్లాలో ఎన్ని ఇంటర్ కళాశాలలు..?

కాకినాడ జిల్లాలో 14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 99 ప్రయివేటు కళాశాలలు, 8 సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలు, 4 కెజిబివి, 2 మోడల్ స్కూల్ జూనియర్ కళాశాలలు, 3 ఎయిడెడ్, 19 జడ్‌పి హైస్కూల్ ప్లస్ కళాశాలలు మొత్తంగా 149 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో సుమారు 20 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

విద్యార్థులను ఎన్ని కేటగిరీలుగా విభజించారు.?

విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా ఎ, బి, సి కేటగిరీలుగా విభజించాము. ప్రతిభ కలిగిన విద్యార్థులను ఎలో, వెనుకబడిన విద్యార్థులు బిలో, పరీక్ష తప్పిన విద్యార్థులను సిలో ఉంచారు. సి విభాగంలో ఉన్నవారు బిలోకి, బిలో ఉన్నవారు ఎ కేటగిరిలోకి చేరేలా అభ్యసన చేయిస్తున్నాం. 50 మంది విద్యార్థులకు ఒక అధ్యాపకుడి చొప్పున బాధ్యతలు అప్పగించాము. అతని పర్యవేక్షణలో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో పాఠ్యాంశాలను చదివిస్తున్నారు.

ఉచిత మెటీరియల్ అందిస్తున్నారా..?

విద్యార్థులందరికీ ప్రభుత్వం ఇప్పటికే ఉచితంగా మెటీరియల్ పంపిణీ చేసింది. పాఠ్యపుస్తకాలతో పాటు నీట్, జెఇఇ, సిఎ ఫౌండేషన్‌కు సంబంధించిన పుస్తకాలు అందజేశారు. వాటితో విద్యార్థులు కుస్తీ పడుతున్నారు. ఈనెల 17 నుంచి మొదటి విడత ప్రీఫైనల్ పరీక్షలు ఆరంభమవుతాయి. వచ్చే నెలలో ద్వితీయ ప్రీఫైనల్ పరీక్షలను నిర్వహించనున్నాం. ఫిబ్రవరి 23 నుంచి పబ్లిక్ పరీక్షలు మొదలుకానున్నాయి.

పరీక్ష విధానంలో ఎటువంటి మార్పులు..?

2025–26 విద్యా సంవత్సరంలో కొత్త సిలబస్‌ను అమలు చేసిన బోర్డు.. అందుకు అనుగుణంగా పరీక్షా విధానంలోనూ మార్పులు చేసింది. ప్రశ్నల సరళి, మార్కుల కూర్పు సైతం మారనుంది. జాతీయ విద్యా విధానం–2020కి అనుగుణంగా ఇంటర్మీడియట్ మొదటి ఏడాదిలో ఎన్‌సిఇఆర్‌టి సిలబస్‌ను, పరీక్షలకు సిబిఎస్ఇ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ముఖ్యంగా ఎక్కువ మంది విద్యార్థులు ఎంచుకునే సబ్జెక్టులైన మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, చరిత్ర, ఎకనామిక్స్, కామర్స్, సివిక్స్ సిలబస్‌లో ఈ ఏడాది మార్పులు చేశారు. ప్రతి పేపర్‌కు 100 మార్కులు ఉంటాయి. అలాగే ఒక్క మార్కు ప్రశ్నల విధానం ప్రవేశపెట్టారు. సిలబస్ మారిన సబ్జెక్టుల పరీక్షలు రాసేందుకు జవాబుల బుక్లెట్‌ను 32 పేజీలకు పెంచారు. సిలబస్ మారని సబ్జెక్టులకు 24 పేజీల బుక్ లెట్ ఉంచారు. సబ్జెక్టులు మారినందున పరీక్షల నిర్వహణలోనూ మార్పులు తెచ్చారు. ఒక్కో పరీక్షకు కనీసం 2 రోజుల వ్యవధి ఉండేలా టైంటేబుల్ రూపొందించారు. ఈ విద్యా సంవత్సరం మొదటి ఇంటర్ పరీక్షల్లో ఈ మార్పులు ఉంటాయి. రెండో ఏడాది పరీక్షలను మాత్రం ఈ ఏడాది పాత విధానంలోనే నిర్వహిస్తారు.

సబ్జెక్టుల విధానంలో ఏప మార్పులు వచ్చాయి.?

ప్రస్తుతం ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూపుల్లో రెండు

లాంగ్వేజెస్, నాలుగు మెయిన్సబ్జెక్టులు (మొత్తం ఆరు), ఆర్ట్స్ గ్రూపుల్లో రెండు లాంగ్వేజెస్, మూడు మెయిన్ సబ్జెక్టులు (మొత్తం ఐదు) ఉన్నాయి. మార్కుల కేటాయింపు కూడా భిన్నంగా ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 5 సబ్జెక్టుల విధానం అమల్లోకి తెచ్చారు. అన్ని గ్రూపులకు ఒక లాంగ్వేజ్, 4 మెయిన్ సబ్జెక్టులు ఉంటాయి. ఇందులో ఇంగ్లీష్ తప్పనిసరి. రెండో లాంగ్వేజ్ని 'ఎలక్టివ్' (ఆరో సబ్జె క్టు)గా మార్చారు. అంటే విద్యార్థి లాంగ్వేజ్ లేదా 23 మెయిన్ సబ్జెక్టుల్లో ఒకటి ఎంచుకోవచ్చు. విద్యార్థులు మొదటి 5 సబ్జెక్టుల్లో ఒకటి ఫెయిలై.. ఆరో సబ్జెక్టు పాసైతే అప్పుడు ఆరో సబ్జెక్టును మెయిన్ సబ్జెక్టుగా పరిగణిస్తారు. అయితే, ఆరో సబ్జెక్టును పరిగణనలోకి తీసుకోవాలంటే ఇంగ్లీష్ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలి.

'ముస్తాబు' కార్యక్రమం ఎలా అమలవుతుంది.?

ఈ నెల 20 నుంచి స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో అమలు 'ముస్తాబు' కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు వర్తింపజేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంచడం. నీటి సంబంధిత, చర్మ, అంటు వ్యాధుల వ్యాప్తి నివారించడం, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంచడం, పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో శుభ్రత, ఆరోగ్యం, హుందాగా ఉండటం, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం చేయాలి. ప్రతి విద్యార్థి శుభ్రమైన యూనిఫాం, బూట్లు ధరించాలి. గోర్లు కత్తిరించుకో వాలి. జుట్టు శుభ్రంగా, అందంగా ఉండేలా దువ్వుకోవాలి. ముఖం, చెవులు పరి శుభ్రంగా ఉంచుకోవాలి. టాయిలెట్‌కు వెళ్లొచ్చాక, భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలి. పరిశుభ్రమైన నీరు తాగాలి. ప్రతి పాఠశాల, జూనియర్ కాలేజీల్లో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేసుకోవాలి.

యానాం వార్తలు

మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి - యానాం

యానాం ఓల్డ్ ఏజ్ హోం, వికాస్ సంస్థ ద్వారా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మెగా జాబ్‌మేళలో 48 కంపెనీలు పాల్గొని సుమారు 2 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ యువతీ యువకులు వారి తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా కొంతమందికి ఉద్యోగాలు లభించినా తనకు సంతృప్తి కలుగుతుందన్నారు. ఓల్డ్ ఏజ్ హోం ఏడాదిలో రెండు పర్యాయాలు జాబ్ మేళాను నిర్వహిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, సిఎస్‌ఆర్ ఫండ్స్ ద్వారా రూ.10 లక్షల పాలసి చేయించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసలు గంగయ్య, పెండెం సూర్య ప్రకాష్, గిడ్ల చంద్రరావు, గూటం శివ గణేష్, నామాడి అప్పారావు, దంగేటి త్రిమూర్తులు, ఆయా కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందించిన ఎంఎల్ఎ వేగుళ్ల

కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం, మండపేట

టిడిపి ఎల్లప్పుడూ కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండపేట టిడిపి కార్యాలయంలో ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టిడిపి ర్వహించిన సుపరిపాలన–తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అత్యంత కష్టించేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలను గుర్తించి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందిస్తూ ఉత్తమ కార్యకర్త ప్రశంసాపత్రాలను విడుదల చేశారని అన్నారు. అలాగే మండలాల వారిగా ఉత్తమ కార్యకర్తలతో ఎంఎల్ఎ వేగుళ్ల ఫోటో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండపేట టిడిపి నియోజకవర్గ మండల, పట్టణ, గ్రామ, వార్డు నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలో టిడిపి కార్యాలయంలో ఆదివారం ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ టిడిపిలో ఉత్తమ సేవలందించి చురుకుగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలనుప్రజల్లోకి తీసుకెళ్లినందుకు సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు ప్రశంసా పత్రాలు ఇచ్చి మరింత ప్రోత్సహించాలని నిర్ణయించారన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనను ఎప్పటికప్పుడు ప్రజలకువివరించడంలో నాయకులు, కార్యకర్తలు పోటీపడాలన్నారు.కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టిసత్యం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె.గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి రూ.10 వేల సాయం

ప్రజాశక్తి - రావులపాలెం

సాయం అందించిన సత్యనారాయణ తదితరులు

రావులపాడు లారీట్రాన్స్ పోర్టు భవనం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపాలపురానికి చెందిన పేద విద్యార్థిని కొల్లాటి స్వరూపకు శ్రీకృష్ణ దేవరాయ కాపు సంఘం అధ్యక్షుడు నందం వీరవెంకటసత్యనారాయణ చేతులు మీదుగా రూ.10 వేల సాయం అందజేశారు. నియోజకవర్గ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ. 5వేలు, రావులపాలెం ఎస్‌విఎస్ జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్, లారీ ట్రాన్స్‌పోర్ట్ అధినేత శ్రీ కృష్ణ దేవరాయ కాపు సంఘం అధ్యక్షుడు నందం వీర వెంకట సత్యనారాయణ రూ.5 వేలు మొత్తం రూ.10 వేలు ఉన్నత చదువుల నిమిత్తం అందజేశారు. చదువులో రాణిస్తున్న పేద కాపు విద్యార్థిని స్వరూపను కాపు పెద్దలు కాపు టీచర్స్ అసోసియేషన్ సభ్యులు దుశ్శాలువాతో సత్కరించారు. అలాగే ఉన్నత చదువుల కోసం భవిష్య త్తులో ప్రోత్సాహాన్ని అందిస్తామని వీర వెంకట సత్యనారాయణ, కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కత్వ అధ్యక్షులు అద్దరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అడపా శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి అక్కిరెడ్డి సూర్యనారాయణ, సభ్యులు తోటరాముడు, అన్యం శ్రీనివాస్, చీమల నాగేశ్వరరావు, సలాది శ్రీనివాస్, సింగనూరి దుర్గాప్రసాద్, చోడపునీడి శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి మంత్రి సుభాష్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

రూ.10 వేల చెక్కు అందజేస్తున్న మంత్రి సుభాష్

ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థి నయనపు మణి శివకుమార్‌కు రూ.10 వేలు చెక్కును ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అందజేశారు. కాకినాడ సూర్య నారాయణపురానికి చెందిన మణి శివకుమార్ రామచంద్రపురంలోని ఓ ప్రయివేటు మెడికల్ కళాశాలలో డిఎంఎల్‌టి కోర్సు చదువుతున్నాడు. పేదరికం కారణంగా ఫీజులు చెల్లించడం ఇబ్బందిగా ఉందని, తనకు సహాయం చేయాలని కోరుతూ ఆదివారం మంత్రి సుభాష్ ను కోరగా మంత్రి తక్షణం స్పందించి సాయం అందించారు. విద్యార్థి చదువుకునే కళాశాల యాజమాన్యానికి ఫోన్ చేసి ఫీజు తగ్గింపు కోసం మంత్రి మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఆర్థిక సహాయం అందించే ఆదుకున్న మంత్రికి విద్యార్థి కతజ్ఞతలు తెలిపాడు.

వసతి గృహానికి ఫ్యాన్లు అందజేస్తున్న సంఘ నాయకులు

వసతి గృహానికి ఫ్యాన్ల అందజేత

ప్రజాశక్తి అమలాపురం

స్థానిక మద్దాలవారిపేట నందు గల సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహానికి ఆదివారం ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఎస్/16 జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువ గల ఫ్యాన్లను బహూకరించింది. జిల్లా అధ్యక్షులు భక్తులను కులరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న డిసిడిఒ, ఎంఇకె భీమారావు పాల్గొని విద్యార్థులకు చదువు పట్ల ప్రేరణ కలిగించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగారాజు, ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, నేరేడుమిల్లి సత్యనారాయణ, సాధనాల సత్యనారాయణ, కె.కళ్యాణ్ బాబు, గెద్దం ప్రదీప్, పరమట నాని, గూటం సాయి, మాకే సిద్ధు, దాసరి బాబురావు, ఈశ్వరి బాయి, రమణ, హాస్టల్ వార్డెన్ బిఎంవి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిఎస్ఐ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని స్థానికఅంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు ఆదివారం బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు కాశి సత్యనారాయణ అధ్యక్షతన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బిఎస్ఐ) జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్ఎస్ఆర్ భూపతి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా అనుసరణీయమన్నారు. కార్యక్రమానికి ముందుగా కన్వెషన్ హాలు నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సీనియర్ బుద్ధిస్ట్ దుక్కిపాటి సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మట్ట వెంకట్రావ్, పెయ్యల పరశు రాముడు, కాశి బాబు జగ్జీవన్‌రామ్, ఎం.ఆశీర్వాదాం, దాసరి వెంకటరమణ, బళ్ల సత్యనారాయణ,మాగాపు ఈశ్వర రావు, బుడితి బాబు రాజేంద్రప్రసాద్, పలువురు బుద్ధిస్టులు, అంబేద్కరీయులు తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

శ్రీనివాసరాజు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

నడింపల్లి శ్రీనివాసరాజు సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. మురమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న బైర్రాజు ఫౌండేషన్ ప్రాంగణంలో నడింపల్లి శ్రీనివాసరాజు ఆదివారం 16వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని శ్రీనివాసరాజు కుటుంబ సభ్యుల సౌజన్యంతో, కాకినాడకు చెందిన కిరణ్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీనివాసరాజు సేవాభావం, సమాజ హితానికి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ఇలాంటి వైద్యసేవలు నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. పేదలకు ఉచితంగా కంటి వైద్యం అందించడం అభినందనీయమన్నారు. అక్కడ ఉన్న ప్రజలకు కేన్సర్ స్కానింగ్ టెస్టులు చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, కిమ్స్ గ్రూప్ ఆఫ్ ఛైర్మన్ సత్య నారాయణరాజు, టిడిపి జిల్లా అధ్యక్షులు గుత్తుల సాయి, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, సాగిరాజు సూరిబాబురాజు కూటమి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

కూటమి పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి

ప్రజాశక్తి - ఆలమూరు

కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి దిశగా పయనిస్తుందని కొత్తపేట ఎంఎల్ఎ మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణమండపంలో జరిగిన టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మొదటగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. టిడిపి పదవులు పొందిన వంటిపల్లి సతీష్, వక్కపట్ల సువర్చల, వాడపల్లి ఆలయ పాలకమండలి సభ్యునిగా ఎన్నికైన సలాది నాగేశ్వరరావు, తదితరులను ఆయన సత్కరించారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం బాగా నిర్వహించిన కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి అందిన ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు కుదేలయ్యాయని, కూటమి అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క వ్యవస్థను గాడిలో పెట్టుకుంటూ వస్తున్నామన్నారు. నేడు ప్రధాన రహదారులతో పాటు, గ్రామాల్లో డ్రెయినేజీలు, సిసి రోడ్లు మొదలైన మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధిలో దూసుకుపోతున్నామన్నారు. పుష్కరాలకు సంబంధించి దేవాలయాల అభివృద్ధికి పాటు పడుతున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని పార్టీలన్నీటిని నాయకులను కలుపుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఉపాధి కల్పనకు ఎంతగానో కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఇ సదస్సులు నిర్వహించామని డ్వాక్రా మహిళలు, యువత స్వయం ఉపాధికి సంబంధించిన ఆలోచన చేస్తే సబ్సిడీ రుణం అందేలా అవగాహన కోసం రావులపాలెంలో కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మరీ ముఖ్యంగా డ్వాక్రా సంఘాల సభ్యులు, యువత స్వయం ఉపాధి బాటలో ముందడుగు వేయాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న పాస్టర్లందరికీ నెలకు రూ.5వేల చొప్పున ఒకేసారి 12 నెలలకు గాను రూ.60వేలు జమ చేశామన్నారు. ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సిఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్నామన్నారు. గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రతినెలా జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో నాయకులు అందరూ పాల్గొనాలని సూచించారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలాగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసి అధ్యక్షుడు మర్ల గోపాలస్వామి, టిడిపి మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, నేతలు నాగిరెడ్డి వెంకటరత్నం, కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, కాలా సాయిబాబా, చుండ్రు శ్రీనివాస్ ఈదల నల్లబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

అంజలరావుకు మాజీ ఎంపీ అనురాధ పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం పంచాయితీ పెద్దూరుకు చెందిన రెవెన్యూ ఉద్యోగి ఉందుర్తి అంజలరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్నారు. అంజలరావును ఆదివారం అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, నాయకులు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో వైసిపి నాయకులు మోటూరి సత్యంకాపు, శ్రీనివాసరావు, వైసిపి బిసి సెల్ విభాగం మండల అధ్యక్షులు యనమదల పల్లంరాజు,చేట్ల విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు లో సామర్లకోట నత్యకారులు

గిన్నిస్ రికార్డ్స్‌లోకి నృత్య కళాకారులు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటకు చెందిన నృత్య కళాకారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కింది. హైదరాబాద్ చెందిన భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో శనివారం ఏడు వేల మంది నృత్య కళాకారులతో నిర్వహించిన ప్రదర్శనలో సామర్లకోట చెందిన సుమారు 30 మంది కళాకారులు నాట్యాచార్యులు బేత సత్యనారాయణ ఆధ్వర్యంలో సాధన పొంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రజాప్రతినిధుల సమక్షంలో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధులు సర్టిఫికెట్స్‌ను అందించినట్లు నాట్యగురువు సత్యనారాయణ తెలిపారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, రాజమండ్రి

SOP No. 14/2025

Between :

1. నంబూరి రమావతి,W/o నారాయణరాజు, R/o మల్కాజ్‌గిరి, హైదరాబాద్
2. ముదునూరి వెంకటరామరాజు, S/o లేటు తిరువతి రాజు, R/o విమన్ నగర్, G.V.M.C పోర్టు, విశాఖపట్నం.
3. ముదునూరి నరసింహరాజు, S/o లేటు తిరుపతి రాజు, R/o మౌలాలి, హైదరాబాద్ – పిటీషనర్లు

మరియు

Nil – రెస్పాండెంట్లు

ప్రకటన

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై S.O.P. గ్రంధములో పిటీషనర్లు, చనిపోయిన శ్రీమతి కుచ్చెర్లపాటి సుబ్బలక్ష్మి @ సునీత @ ముదునూరి సునీత, W/o. సీతారామరాజు, D/o. లేటు తిరుపతి రాజు R/o రాజమండ్రి అను వారికి తామే వారసులుగా డిక్లేరు చేసి సక్సెషన్ సర్టిఫికెట్ యిప్పించి, ఆమె బ్రతికి వుండగా రాజమండ్రి శ్రీ I వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు E.P. No. 13/2019 in O.S.No. 170/2013 లో జప్తు కాబడి ప్రస్తుతం శ్రీ కోర్టువారి C.C. డిపోజిట్‌లో వున్న మొత్తం రు. 5,29,000/- (అక్షరాల అయిదు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే తీసుకొనుటకు అనుమతి యిప్పించవలసిందిగా పై S.O.P. గ్రంధం దాఖలు చేసినారు. ఇందలి పిటీషనర్లు పైన కోరిన వరిహారమునకు ఎవరికైనా అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని వున్న యెడల ది.20-1-2026 సం.తేదీన పై కోర్టులో స్వయంగా గాని, తమ లాయరు ద్వారా గాని హాజరై తెలియజేసుకోవలెను. లేని యెడల పై పిటీషనర్లు కోరిన పరిహారమును శ్రీ కోర్టువారు చట్ట ప్రకారం పరోక్షమున తీర్మానించుదురని యావన్మందికి తెలియజేయడమైనది.

శ్రీ కోర్టువారి అనుమతితో
శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు
పిటీషనర్ తరుపు అడ్వకేట్
రాజమండ్రి
రాజమండ్రి
26-12-2025

చెరువు నందు పెరిగిన చేపలు పట్టుకొను లైసెన్సు హక్కునకు

టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ ధర్మదాయ శాఖ

పాలంగి గ్రామం, ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామము నందు వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానము యొక్క సంపూర్ణ హక్కు భుక్తములో గల పాలంగి గ్రామములో దేవాలయము వద్ద గల సర్వే నెం.69లో య.2.00 సెంట్లలో గల చెరువు నందు పెరుగు చేపలు 10-01-2026 నుండి 09-01-2029 సంవత్సరము వరకూ అనగా మూడు సంవత్సరములు పట్టుకొను లైసెన్సు హక్కు పొందుటకు గానూ ది. 09-01-2026వ తేదీన శుక్రవారం ఉదయం గం॥ 10.00 గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున పాలంగి గ్రామములో శ్రీ స్వామి వారి దేవాలయ కార్యాలయము నందు టెండరు-కం-బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి గలవారు సదరు టెండరు-కం-బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ. నెం.	చెరువు యున్న గ్రామము	రి.స. నెంబరు	య.సెంట్లు	ధరావత్తు	కాలపరిమితి
1	పాలంగి	69	2.00	10,000/-	ది.10-01-2026 నుండి 09-01-2029 అనగా 3 సం॥రంలు

ముఖ్య షరతులు: 1. దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులను అనుసరించి ఈ వేలం పాట నిర్వహించబడున్నది. 2. ప్రతి పాటదారుడు పాటకు ముందు రూ.10,000/-లు పాట ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. 3. హెచ్చు పాటదారుడు ఒక సంవత్సరం పాట సొమ్మును అడ్వాన్సుగా చెల్లించవలెను. 4. ఇతర పాట షరతులు పాటకు ముందు చదివి వినిపించబడును. ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయములో సంప్రదించవలెను.

గ్రామం: పాలంగి
ఇట్లు: **కార్యనిర్వహణాధికారి**
తేది:28-12-2025
శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం, సెల్: 9848422289